నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

బైక్ ర్యాలీని అడ్డుకున్న పోలీసులు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీజేపీ బైక్‌ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధన్పాల్ సూర్య నారాయణ అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు బిజెపి నాయకులతో కలిసి తెలంగాణ విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించాలని, పెద్ద ఎత్తున యువకులు బైక్ ర్యాలీలో వినాయక్‌నగర్‌లోని హనుమాన్ జంక్షన్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించే సమయంలోనే పోలీసులు చేరుకొని వెంటనే ర్యాలీని అడ్డుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనకర్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు మాస్టర్ శంకర్, పంచరెడ్డి శ్రీధర్, గోపిడి వినోద్‌రెడ్డి, ఇప్పకాయల కిషోర్, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభకు స్థల పరిశీలన


స్థలాన్ని పరిశీలిస్తున్న జగన్

నవతెలంగాణ-ధర్పల్లి

ధర్పల్లి మండల కేంద్రములో 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఆస్పత్రితో పాటు పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రి హరీశ్‌రావు రానున్నందున.. ఏర్పాట్లను, బహిరంగ సభ స్థలాన్ని జడ్పీటీసీ జడ్పీటీసీ బాజిరెడ్డిగోవర్ధన్ శనివారం పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ దేశంలోనే నెంబర్ వన్ స్థానం లో నిలిచినదని అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నల్ల సారిక హన్మంత్ రెడ్డి,మండల అధ్యక్షుడు మహిపాల్ యాదవ్,గ్రామా సర్పంచ్ ఆర్మూర్ పెద్ద బాలరాజ్,సొసైటీ చేర్మెన్ మల్లికార్జున్,రాజేందర్ రెడ్డి,రాజ్పాల్,కిషోర్,పెండ గంగాధర్,బొక్కల బాలయ్య,సుభాష్,అరుగుల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేపట్టిన దళితమహిళలు

అర్హులకే దళితబంధు ఇవ్వాలి

- మహిళల రాస్తారోకో
- మరోచోట అధికారులకు వినతి

నవతెలంగాణ-పిట్లం

అర్హులకే దళితబంధు ఇవ్వాలని దళిత మహిళలు డిమాండ్ చేశారు. అర్హులను కాదని ఇతర పథకాల్లో లబ్దిపొందిన వారికి సైతం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 'దళితబంధు' దళిత కుటుంబాలందరికి వర్తింపచేయాలని మండల కేంద్ర గ్రామపంచాయతీ దళిత మహిళలు శనివారం రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వార్థపూరిత నాయకులు కొందరు 'దళితబంధు ' లబ్ధిదారుల పేర్లను లోలోపల వారికి ఇష్టమొచ్చినట్లుగా పార్టీ కార్య కర్త లకే కట్టబెడుతూ జాబితా తయారు చేస్తున్నారని ఆరోపించారు. డబుల్ బెడ్ రూమ్‌లో ఎంపికైన వారికే మళ్లీ దళితబంధులో ఎంపిక చేస్తున్నారని ఇది ఎంతవరకు న్యాయమని ఆందోళన చేపట్టారు. వారి ఆందోళనతో ఇరు వైపులా రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పోలీసులు.. అక్కడికి చేరుకొని వారిని సముదాయించారు.

అదే విధంగా మండలంలోని చిల్లేర్గి గ్రామానికి చెందిన దళితులు పెద్ద ఎత్తున తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు చేరుకొని దళితబంధు పథకం అందరికీ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ చిల్లేర్గి గ్రామంలో 125 దళిత- కుటుంబాలుండగా 13 మందికి రావడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. గ్రామ పెద్దలు బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి ఇస్తున్నారని దళిత బంధు రానివార మందరం పెద్దలను ప్రశ్నిస్తే మాకు ఇష్టమొచ్చిన వారికి ఇస్తామని తెగేసి చెప్పారని అన్నారు. ఇట్టి విషయాన్ని గ్రామ కార్యదర్శికి సంప్రదించగా దళిత బంధు తమకు తెలియదని సమాధానం దాటవేశారని వారు తెలిపారు. తమకు కూడా దళితబంధు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, దళిత మహిళలు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న దళితులు

సామాన్యులే సాయుధులై...

చీకటి పాలనకు చరమగీతం

- నేడు తెలంగాణ సాయుధ పోరాట దినం

నవతెలంగాణ-ఆర్మూర్

నిజాం నవాబు నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా.... భూస్వాముల దౌర్జన్యాలు దాడులకు వ్యతిరేకంగా ఆనాడు తెలంగాణ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులు నాంది పలికారు. స్వతంత్ర్యాన్ని సాధించారు. స్వతంత్రం కోసం అగ్రభాగాన నిలిచిన పోరాడిన వాళ్లు తమ పేరును చరిత్ర పుటల్లోకి సువర్ణ అక్షరాలతో లిఖించుకున్నారు. ప్రపంచం గుర్తించిన తెలంగాణ సాయుధ పోరాట ఫలితం నిరంకుశత్వానికి చరమగీతం పాడిన రోజు సెప్టెంబర్ 17. నేడు తెలంగాణ సాయుధ పోరాట దినం. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాని అమరుల త్యాగాలను మరోసారి స్మరించుకుందాం.

నిజాం పాలనలో కొనసాగిన తెలంగాణ...

'ఓరి నిజాం పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాక్కసి ..మాకెన్న దేమి? వీరులను బలిసి అగ్నిలో దింపినావు.. నా తెలంగాణ కోటి రతనాల వీణ' నిజాం ప్రభుత్వానికి, నిజాం రాజుకు వ్యతిరేకంగా వరంగల్ జిల్లా మానుకోట తాలుకాలో నిజాం రాజు సమక్షంలో తమ గళాన్ని వినిపించారు కవి దాశరథి. ఫలితంగా నిజాం ప్రభువు ఆగ్రహానికి గురై నిజామాబాద్ జిల్లా జైలుకు దాశరథిని తరలించారు.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వతంత్రం వచ్చిన తెలంగాణ మాత్రం నిజాం పాలనలోనే కొనసాగింది.

సాయుధ పోరాటంలో ఉమ్మడి జిల్లాల వాసులు..

తెలంగాణ సాయుధ పోరాటంలో కామారెడ్డి జిల్లా నుంచి కన్నవారిని పుట్టిన ఊరుని వదిలి నిజాంను ఎదిరించిన నరసింహారెడ్డి, సర్దార్ సింగ్, పని హారం రంగాచారి, రాజారెడ్డి, కుప్రిరియాల్ గోపాల్ రెడ్డి, ఎర్ర పహాడ్ చెందిన బొక్క గుండారెడ్డి వంటి ఎందరో ఉద్యమ వీరులు పోరాట స్ఫూర్తిని నింపి జిల్లాకే గర్వకారణంగా నిలిచారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన పనిహారం రంగాచారి పేరును మర్చిపోకుండా ఉండేందుకు జిల్లా కేంద్రంలోని ఓ కాలనీకి రంగాచారి కాలనీ అని కమ్యూనిస్టు నాయకులు నామకరణం చేశారు. రజకర్ల ఆగడాలను ఎదిరించిన సాయుధ పోరాటంలో ఎందరో పాల్గొన్నారు...


నిజామాబాద్ జిల్లా నుంచి...

1857 లో జరిగిన మొదటి స్వతంత్ర సంగ్రామంలో జిల్లాకు చెందిన కసాల రాజు, దిలీప్ సింగ్, మోర్తాడ్ జమిందార్ రాజా రుక్మారెడ్డి పాలకులను ఎదిరించారు. ఆర్మూర్ డివిజన్‌లోని మోర్తాడ్ రాజకుమార్ రెడ్డిని జైలులో సంకెళ్లతో బంధించి అనేక విధాలుగా హింసించారు. ఒక స్వతంత్ర సంగ్రామ యోధుడు నాన్న సాహెబ్ విశ్వకు ఆశ్రయమించాడు అంటూ కుస్తాపురం మహారాజ్ బాలకృష్ణను నిజామాబాదులోని గంజ్ ప్రాంతంలో ఏళ్లపాటు బంధించారు. చౌటుపల్లి హనుమంత్ రెడ్డి ఉద్యమంలో పాల్గొనడమే కాక ఉద్యమానికి ఆర్థిక సహాయం అందించారు. సాయుధ పోరాట సమయంలో జిల్లాలోని సిరికొండ మండలంలోని అన్నా బేరి ప్రభాకర్ రావు దళం సుమారు 500 ఎకరాల అటవీ భూములను పేదలకు పంపిణీ చేసిందని అప్పటి నాయకులు చెబుతున్నారు. ఎంతో చారిత్రక పోరాటాన్ని పాలకులు విస్మరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆర్మూర్ డివిజన్‌లో ఉద్యమనేతలు..

తెలంగాణ ఉద్యమంలో ఆర్మూర్ ప్రాంతానికి చెందిన అనేకమంది చురుగ్గా పాల్గొని జైలు జీవితం గడిపిన వారున్నారు. పి నరసింహారావు, బుచ్చారెడ్డి మంత్రిని రామ్ రెడ్డి, తమ్మి రాములు, జానకిరామ్ గుప్తా, గోవింద్ పెట్ వీరభద్రయ్య గగ్గుపల్లి, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. వేల్పూర్ మండలం నుంచి మీసాల హనుమాన్లు, రాజన్న రాజారాం పంతులు ,గుర్రం సాయన్న పడిగెల గ్రామస్తులు కాగా, తుమ్మల రంగారెడ్డి రాజిరెడ్డి అంక్సాపూర్ పచ్చల నడుకుడా గ్రామానికి చెందినవారు ఉన్నారు. బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ కు చెందిన వీకే రెడ్డి, జలాల్పూర్ గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి ,నారాయణ రెడ్డి ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన పోలీస్ మల్లయ్య ,అర్గుల రాందాస్, సాంబయ్య, రేంజర్ల గ్రామానికి చెందిన కట్టాపల్లి రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు. కమ్మర్‌పల్లి మండలంలోని ఆశకొత్తూర్ గ్రామానికి చెందిన హనుమంత్ రెడ్డి, చౌటుపల్లి గ్రామానికి చెందిన ఏలేటి శ్యాంసుందర్ రెడ్డి, నారాయణరెడ్డి , హనుమంత్ రెడ్డి తదితరులు ఉద్యమంలో పాల్గొన్నారు. అలాగే భీంగల్, జక్రాన్ పెల్లి మండలాల్లోని నిజాం నిరంకుశ పాలనపై ఎదురొడ్డిన వీరులున్నారు.

నేడు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ

రమేశ్‌బాబు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో నేడు తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ నిర్వహించనున్నట్టు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఈ సదస్సుకు ముందు వినాయక్ నగర్ లోని ఐలమ్మ విగ్రహం నుండి అంబేద్కర్ భవన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సభలకు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జయ వెంకటేష్ తదితరులు పాల్గొంటున్నారని, ఈ సభలను విజయవంతం చేయాలి.

కలెక్టరేట్‌లో మట్టి గణపతుల పంపిణీ


మట్టిగణపతులు అందజేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (న్యూ కలెక్టరేట్) లో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉద్యోగులకు మట్టి గణపతులు పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకను పురస్కరించుకుని హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం మట్టితో తయారు చేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుండడం గొప్ప విషయమని ఫౌండేషన్ నిర్వాహకులను అభినందించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని కోర్టు సైతం సూచించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, ఇతర రసాయనిక రంగులతో రూపొందించిన విగ్రహాల కారణంగా జల వనరులు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరూ మట్టి గణపతులను ప్రతిష్టించి, పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు తుది జాబితా

- జాబితా పరిశీలకులు క్రిస్టినా జెడ్.చోంగ్తు
- కలెక్టర్ తో కలిసి పోలింగ్ కేంద్రాల సందర్శన

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ఎడపల్లి/బాల్కొండ/ఆర్మూర్/నిజామాబాద్‌సిటీ

ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపకల్పన జరగాలని ఓటరు జాబితా పరిశీలకులు, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్.చోంగ్తు సూచించారు. శని వారం ఆమె కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి నిజామాబాద్ అర్బన్, రూరల్, ఆర్మూర్, బాల్కొండ, బోధన్, బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శిం చారు. చంద్రాయనపల్లి, పెర్కిట్, శ్రీరాంపూర్ పాఠశాలల్లో కొనసాగుతున్న పోలింగ్ స్టేషన్లతో పాటు, నిజామాబాద్ అర్బన్ పరిధిలోని మోడరన్ పబ్లిక్ హైస్కూల్, ఎడపల్లి మండలం జానకంపేట్, వర్ని మండలంలోని సత్యనారాయణ పురంలో గల పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెండవ విడత ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం సందర్భంగా వచ్చిన దరఖా స్తులు, మార్పులు, చేర్పులను కోరుతూ ఓటర్ల నుండి సేకరించిన నిర్ణీత నమూనా ఫారాలను, రిజిస్టర్లలో వాటిని నమోదు చేసిన వివరాల తీరును పరిశీలిం చారు. గత ఏడాది నవంబర్ 09 నుండి ఇప్పటి వరకు జిల్లాలో చేపట్టిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాల నిర్వహణ తీరుతెన్నుల గురించి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు క్రిస్టినా జెడ్.చోంగ్తు బీ.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించి అనుసరిస్తున్న పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు.


డిచ్‌పల్లిలో..


బాల్కొండలో పరిశీలిస్తున్న క్రిస్టినా జడ్ చోంగ్తు

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఓటరు జాబితా పరిశీలకులు క్రిస్టినా జెడ్.చోంగ్తు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటిస్తూ, పక్కాగా ఓటరు జాబితా రూపకల్పన జరిగేలా కృషి జరుగుతోందన్నా రు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుండి తప్పిపోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని, దీనివల్ల పోలింగ్ సమయంలో ఎలాంటి సమస్యలు లేకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఆస్కారం ఉంటుందని హితవు పలికారు. సమా వేశంలో అదనపు కలెక్టర్లు పి.యాదిరెడ్డి, చిత్రామిశ్రా, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, వినోద్ కుమార్, రాజా గౌడ్, ఏఈఆర్‌ఓ లు అధికారులు పాల్గొన్నారు.

చిట్టిచేతుల్లో మట్టిగణపతులు


మట్టి విగ్రహంతో హోవర్డ్ స్కూల్ చిన్నారులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మట్టి గణపతులనే ప్రతిష్టుంచుకొని పర్యావరణాన్ని కాపాడాలని చిన్నారులు కోరారు. వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకొని నిజామాబాద్ నగరంలోని న్యాల్‌కల్ రోడ్డులో గల హోవార్డ్ హై స్కూల్‌లో శనివారం వేడుకలు నిర్వహించారు. పిల్లలతో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయించారు. మట్టి గణపతులను ప్రతిష్టించడం వల్ల కలిగే ఉపయోగాలను ఉపాధ్యాయులు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మట్టి గణపతులు తయారు చేయించి వారిని ఉత్సాహ పరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలవి న్యాయమైన డిమాండ్లు

- పరిష్కరించే వరకూ సమ్మెలోనే..
- రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మెల్యే కార్యాలయాల ఎదుట ధర్నా

నవతెలంగాణ-కామారెడ్డి/మోపాల్/బిచ్కుంద

కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, గ్రాడ్యూటీ చెల్లించాలని, పెన్షన్ అమలు చేయాలంటూ అంగన్‌వాడీల డిమాండ్‌లు న్యాయమైనవని, వాటిని పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కామారెడ్డిలో విప్ ఇంటి ఎదుట శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో విప్ ఇంటి ఎదుట ధర్నా చేపట్టారు. అంతకుముందు మున్సిపల్ ఆఫీస్ నుంచి విప్ ఇంటి వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం విప్‌నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విప్ గంపగోవర్ధన్ స్పందిస్తూ అంగన్‌వాడీల డిమాండ్‌లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని, తన లెటర్‌పాడ్‌పైన వినతిపత్రాన్ని పంపిస్తానని తెలిపారు. పర్మెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించే విధంగా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్టు నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ అంగన్వాడీలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇంక్రిమెంట్ సౌకర్యం 2018 అక్టోబర్‌లో కేంద్రం పెంచిన వేతనం అంగన్‌వాడీలకు 1500 ఆయనకు 750 రూపాయలు ఏరియల్ తో సహా టీఏడీఏలు ఇంక్రిమెంట్ అలవెన్స్ బకాయిలు కాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యకమంలో అంగన్‌వాడీ అధ్యక్షురాలు కల్పన కార్యదర్శి సునంద, యాదమ్మ, యాదమ్మ లక్ష్మి, ఇంద్ర, జరీనా, సుకన్య, లలిత, భాగ్య, అనురాధ, రాణి, కవిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.


కామారెడ్డిలో విప్‌నకు వినతి


రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఎదుట

మోపాల్ : అంగన్‌వాడీ ఉద్యోగుల డిమాండ్‌లు పరిష్కరించే వరకూ సమ్మె చేపడతామని, మరింత ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు స్పష్టంచేశారు. శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ క్యాంప్ ఆఫీస్ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లు, ఆయాలు ధర్నా నిర్వహించి ఆఫీస్ కార్యదర్శికి మెమోరండం ఇచ్చారు. ఈ ధర్నాకు మద్దతు తెలిపి రమేశ్‌బాబు మాట్లాడారు. అంగన్వాడీ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆరు రోజులుగా సమ్మె నిర్వహిస్తూ ఉంటే సమస్యను సానుకూలంగా అర్థం చేసుకొని అంగన్వాడీ ఉద్యోగుల సంఘాలతో చర్చలు జరిపి పరిష్కారం చేసే బదులు ఉద్యమాల ద్వారా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి అధికారులను అడ్డం పెట్టుకొని అంగన్వాడి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని దీని మూలంగా మరింత పట్టుదలగా రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్వహించాల్సి వస్తుందని జరిగే పరిణామాలను ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

మూడోసారి తిరిగి తామే అధికారంలోకి వస్తాం అన్న ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గతంలో చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీకి తమ ఉద్యమ ప్రతాపాన్ని చూపించిన విధంగానే నేటి పాలకులకు కూడా రుచి చూపించే పరిస్థితి వస్తుందని అందుకు మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. శాసనసభ్యులు వెంటనే జోక్యం చేసుకొని ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ మోపాల్ మండల నాయకులు రాజ్యలక్ష్మి, సూర్య కళ, విజయ, ధర్పల్లి మండల నాయకులు గోదావరి, విజయ, రేణుక డిచ్పల్లి మండల నాయకులు రాణి తదితరులు పాల్గొన్నారు.

షిండేకు వినతిపత్రం అందజేసిన అంగన్‌వాడీలు

బిచ్కుంద : జుక్కల్ నియోజకవర్గంలోని ఆయా మండలాల అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు బిచ్కుంద మండల కేంద్రంలోని బస్టాండ్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి శనివారం నిరసన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఎమ్మెల్యే హనుమంత్ షిండేకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, సిఐటియు నాయకులు సురేష్ గొండ, జుక్కల్ నియోజకవర్గంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

ప్రజలందరూ తరలిరావాలి

- కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి

నవతెలంగాణ-మోపాల్

తుక్కుగూడ సభను విజయవంతం చేయాలని ప్రజలందరూ తరలిరావాలని కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి తెలిపారు. శనివారం మోపాల్ మండల కేంద్రంలో కిసాన్ కేత్ జిల్లా అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపు తుక్కుగూడలో జరగబోయే విజయ బేరి సభకు తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన సోనియాగాంధీ, ఇతర జాతీయ కాంగ్రెస్ నాయకులు విచ్చేస్తున్న సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారధి రేవంత్‌రెడ్డి సారథ్యంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు మోపాల్ మండలంలోని ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో తరలిరావాలని, నాయకులందరూ ఐక్యమత్యంగా ఉండి భారీ సంఖ్యలో జనాలను తరలించి సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ శేఖర్‌గౌడ్, మోపాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ కార్యకర్తల చేరిక

నవతెలంగాణ-వర్ని



మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కులకర్ణి సురేష్ బాబా సమక్షంలో కోకల్ దాస్ తాండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ ఉపాధ్యక్షులు మూడ్ రాజేందర్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు కేతావత్ రమేష్, మూడ్ వినోద్, మూడ్ రాములు, చౌహన్ సంతోష్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి సురేష్ బాబు కండువాలు కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు శంషుద్దీన్, కిసాన్ ఖేత్ మండల అధ్యక్షులు శనిగరం కిషన్, బీసీ సెల్ మండల అధ్యక్షులు నారెడ్ల సాయిలు, జంగం శివకుమార్ పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల మహాధర్నాను జయప్రదం చేయండి

- రాష్ట కార్యదర్శి రమేష్ గౌడ్



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 22 నాడు హైదరాబాదులోనీ ఇందిరా పార్కు వద్ద జరిగే కల్లుగీత కార్మికుల మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్స్‌ను శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పెద్ది వెంకటరాములు అధ్యక్షతన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్.ఆశన్నగౌడ్, జంగన్న గౌడ్, నాయకులు మల్లేశంగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు సేపూర్ సాయాగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు శేఖర్ గౌడ్, నర్సింలుగౌడ్, శ్రీరామ్ గౌడ్, నితిన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడపడుచులకు వరంలా షాదీముబారక్

నవతెలంగాణ-మెండోర

పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబాకర్ పథకాలు వరంలాంటివని కో ఆప్షన్ మెంబర్ జిల్లా అధ్యక్షుడు బాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో చెక్కులను పంపిణీ చేసి తహసీల్దారు సమక్షంలో లబ్దిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి ప్రశాంత్‌రెడ్డి అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నారని పేర్కొన్నారు. లబ్దిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం ప్రజల అభ్యున్నతికి పాటుపడుతున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్, ఆర్ఐ సాయగౌడ్, కో ఆప్షన్ మెంబర్ జిల్లా అధ్యక్షుడు బాబా, పోచంపాడ్ గ్రామ సర్పంచ్ మిస్బోద్దీన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి

మట్టి గణపతుల ఏర్పాటు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని మంచిప్ప గ్రామంలో గల జ్ఞానోదయ ఉన్నత పాఠశాలలో తమ పాఠశాల విద్యార్థులు చేసిన మట్టి వినాయకులను ప్రతిష్ఠించారు. పాఠశాల ప్రిన్సిపాల్ దేవ శంకర్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచి విద్యార్థుల నైపుణ్యతను గుర్తించి వారికి అనుగుణంగా పాఠశాలలో వివిధ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మండపాల నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

వినాయక చవితి నేపథ్యంలో ఈ నెల 18 నుంచి మండపాలను నెలకొల్పుతున్న దృష్ట్యా నిర్వహకులు విద్యుత్ సరఫరా కొరకు అనుమతి తీసుకోవాలని విద్యుత్ శాఖ డీఈఈ హరిచంద్ శనివారం తెలిపారు. 1 కిలోవాట్‌కి రూ.1,560, 1.5 కిలోవాట్‌కి 2300, 1.5 కిలోవాట్‌కె 3200 డీడీ చెల్లించాలని, పది రోజులకు ఈ డీడీ వర్తిస్తుందని ని పేర్కొన్నారు.

గ్రామాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

నవతెలంగాణ-ఆర్మూర్

గ్రామాలలో విషజ్వరాలు ప్రబలకుండా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. గ్రామాలలో కబలుతున్న ప్రభుత్వం హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలని స్థానిక డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ రమేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు వి గోదావరి, పీవైఎల్, పీడీఎస్‌యూ అధ్యక్షులు బి.కిషన్, ఎం.నరేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజల మహిళా సంఘం డివిజన్ ఉపాధ్యక్షురాలు సత్తెక్క, పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి ఎస్ దుర్గాప్రసాద్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ప్రారంభించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందడానికి ప్రత్యేక అవకాశం కలదని డిగ్రీ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ టి.వేణుగోపాలస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో కళాశాలలో సమర్పించాలని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 23 వరకు ఉంటుందని, డిగ్రీ మొదటి సంవత్సరంలో బీఏ బీకాం బీఎస్సీ కోర్సులకు ప్రవేశం పొందవచ్చని తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్లలో కాపర్ చోరీ

నవతెలంగాణ-బోధన్ టౌన్

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ శివారులోని లాల్ మావండి ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు 16కేవి, 11కేవి నుండి కాపార్ చోరికి గురైనట్లు రైతులు ఆల్గొండ రాములు, గుంజరి రాము తెలిపారు. ఈ సందర్భంగా శనివారం బోధన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి

నవతెలంగాణ-ఆర్మూర్/భీంగల్/బోధన్/కమ్మర్‌పల్లి

అంగన్వాడి ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కారం చేయాలని గత 6 రోజులుగా చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడి సమ్మెలో ఉన్న కార్మిక సంఘాలను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కారం చేయాలని లేకపోతే రానున్న ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పి తీరుతారని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం పెద్ద ఎత్తున అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు. నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాటలు పాడొద్దని నినాదాలు చేయొద్దని మైకుని లాక్కోవడంతో అంగన్వాడి యూనియన్ నాయకులకు పోలీసుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడ్డది. ఈ ధర్నాకు అధ్యక్షత ప్రాజెక్టు అధ్యక్షురాలు పి.చంద్రకళ వహించారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు తెలంగాణా రాష్ట్రం లో పేద ప్రజలకు సేవలందిస్తున్నారని అయినా ఇతర రాష్ట్రాల కంటే తక్కువ సౌకర్యాలను తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీలకు కల్పిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. మన పాలకులు పదేపదే తెలంగాణలోనే మెరుగైన జీతాలు ఇస్తు న్నారని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే చాలా తక్కువ జీతాలు చెల్లిస్తు న్నారని ఇతర సౌకర్యాలు కూడా ఇతర రాష్ట్రాల కంటే తక్కువగా ఇస్తున్నారని ఆమె పేర్కొన్నారు. వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యా లు చాలా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారు కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటికీ. కల్పించలేదు. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారు. మన పక్కనే ఉన్న తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాల్లో అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని వారు పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో అంగన్వాడీ ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇచ్చారు. పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం తదితర రాష్ట్రాల్లో రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లిస్తున్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదని ఆమె అన్నారు . చట్టబద్ధంగా సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులపై సెంటర్లకి తాళాలు వేస్తామని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేయడం జిల్లా అధికారులకు తగదని ఇలాంటి చర్యలు మానుకోకపోతే రాజకీయ పార్టీలతో గ్రామాల్లో సెంటర్ల రక్షణ దళాలని ఏర్పాటు చేస్తామని వారు హెచ్చరించారు. సమ్మెలో ఉన్న సిఐటియు సంఘాలతో వెంటనే చర్చలు జరిపి సమస్యలను పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమం యు మండల్ కన్వీనర్ కుతాడి ఎల్లయ్య, అంగన్వాడి యూనియన్ సెక్టార్ నాయకులు, గోదావరి కవిత జగదాంబ సునంద రోజి లక్ష్మి కళా అరుణ వసంత పెద్ద ఎత్తున అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న నూర్జహాన్

భీంగల్ : అంగన్వాడి కార్యకర్తలు తమకు ఉద్యోగ భద్రత కల్పించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరోధిక సమ్మె శనివారం 6వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని భీంగల్ మండలానికి చెందిన అంగన్వాడి కార్యకర్తలు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి సుమంగళి చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్టర్ నాయకులు ప్రమీల, గంగలక్ష్మి మాట్లాడుతూ గౌరవ వేతనం మాకు వద్దు తమకు కనీస వేతనం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఏళ్ల తరబడి అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యకర్తలకు ఉద్యోగ భద్రతతో పాటు ఈపీఎఫ్ పిఎఫ్ సౌకర్యాలను కల్పించి రిటర్మెంట్ బెనిఫిట్‌ను అందజేయాలని కోరారు. ఈ సమ్మెకు ప్రగతిశీల మహిళా సంఘం, ఐఎఫ్‌టియు నాయకులు సంఘీభావం తెలిపారు.

బోధన్ : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 6 రోజులుగా బోధన్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు, ఆయాలు చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం అంగన్వాడీలు బోధన్ ఎమ్మెల్యే షకీల్ క్యాంపు కార్యాలయం ముట్టడికి యత్నించారు. దాంతో సమాచారం తెలుసుకున్న బోధన్ పట్టణ పోలీసులు వారిని అడ్డుకొని అంగన్వాడీ సిబ్బందిని, సిఐటియు నాయకులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు జె శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. సర్కారు ఓంటెద్దు పోకడలతో శుక్రవారం అంగన్వాడి ఆయా పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందన్నారు. తెలంగాణ సర్కారు దౌర్జన్యంతో ఐకెపి, ఆశాలతో సెంటర్లను తెరిపించడం సిగ్గుచేటన్నారు. అంగన్వాడి టీచర్లు, ఆయాల సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ ఏవిధంగా ఎన్నికలకు సమాయత్తం అవుతారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సర్కారు స్పందించి అంగన్వాడి టీచర్లకు 26000, ఆయాలకు 20,000 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే పదవీ విరమణ బెనిఫిట్‌లు అందించాలని, వేతనంతో సగం పెన్షన్ అందించడంతో పాటు ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏశాల గంగాధర్, అంగన్వాడి టీచర్లు లావణ్య, రేణుక, గంగామణి, విక్టోరియా రాణి, అనీస్, పద్మ, అనిత, సవిత, శ్యామల, కవిత, స్వర్ణలత, రాధిక, జయసుధ, మేరీ, తార లతోపాటు అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : తమ సమస్యల పరిష్కారం కోరుతూ మండల కేంద్రంలోని హస కొత్తూర్ చౌరస్తా వద్ద ఆరు రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి ఉద్యోగులకు బిజెపి, సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకులు సంఘీభావం తెలిపారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఏలేటి మల్లికార్జున్ రెడ్డి, పార్టీ నాయకులు అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకులు సారా సురేష్, సత్యానారాయణ గౌడ్, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెక్క, అంగన్వాడి ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు పూర్తి మద్దతు తెలియజేశారు. అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లు న్యాయమైనవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం స్పందించి అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, సమ్మె విరమింపజేయాలని డిమాండ్ చేశారు. అధిక పని భారంతో ఒత్తిడికి గురవుతున్న ఉద్యోగులకు, అదనపు పని భారం తగ్గించాలన్నారు. ఉద్యోగుల డిమాండ్ మేరకు ప్రభుత్వం క్రమబద్ధీకరించి, రూ.26 వేల వేతనం అందించాలన్నారు. అంగన్వాడి ఉద్యోగుల కోరిక గొంతెమ్మ కోరిక కాదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కట్ట సంజీవ్ కుమార్, ఆ పార్టీ సీనియర్ నాయకులు రేంజర్ల గంగారం, నాయకులు కుంట భూమారెడ్డి, రేంజర్ల గంగాధర్, చింత ప్రవీణ్, సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకులు కిషన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు



బోధన్‌లో..



భీంగల్‌లో..

ముగిసిన ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు

నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల పరిధిలోని కిసాన్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఈనెల 14వ తేదీ నుంచి ప్రారంభమైన 67వ ఎస్‌జిఎఫ్ ఉమ్మడి బాల్కొండ మండల స్థాయి అంతర పాఠశాలల క్రీడోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ టోర్న మెంట్లో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు బహుమతులు అందజ ేశారు. వివిధ పాఠశాల పిఈటిలను అభినందిస్తూ వారికి ఘనంగా సన్మానించారు. మొదటి బహుమతి చిన్నారి వాసన్ స్మరాసనికి అందించారు. మండల విద్య అధికారి బట్టు రాజేశ్వర్, ఎంపిడిఓ సంతోష్ కుమార్, స్థానిక సర్పంచ్ మానేటి తులసి, ఎంపీటీసీ రామరాజుగౌడ్, సాఫ్ట్‌బాల్ జిల్లా అధ్యక్షులు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, బేస్బాల్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి, వాలీబాల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గౌడ్, టోర్నమెంట్ కన్వీనర్ ఎం.సాయన్న పాల్గొన్నారు.

ముగిసిన జేసీఐ ఇందూర్ వారోత్సవాలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

జేసీఐ ఇందూర్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు నిర్వహించిన వారోత్సవాలు ముగిశాయి. వారోత్సవాల ముగింపు కార్యక్రమం శుక్రవారం రాత్రి నగరంలోని గంగాస్థాన్ వద్ద ఉన్న వివేకానంద ఆడిటోరియంలో అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా క్యూరియస్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు చేసిన కరాటే విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వీఎన్నార్ పాఠశాల విద్యార్థుల నృత్యాలు అలరించాయి. ఈ సందర్భంగా కరాటే విన్యాసాలు చేసిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. అనంతరం జెసిఐ ఇందూర్ పూర్వాధ్యక్షులను సన్మానించారు. కార్యక్రమంలో జెసిఐ ఇందూర్ అధ్యక్షులు జిల్కర్ నయన్, జెసిఐక్ చైర్మెన్ వినోద్, జెసిఐ ఇందూర్ పూర్వాధ్యక్షులు చంద్రశేఖర్, వీరబ్రహ్మం, విజయానంద్, లావణ్య, శ్రీహరి, పూర్ణ, శ్రీహరి, పెందోటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను సృష్టించండి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని, నూతన ఉపాధి అవకాశాలను సృష్టించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. స్నేహ సొసైటీ సహకారంతో న్యాయసేవ సంస్థ జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్‌లో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె సెక్స్ వర్కర్స్‌ను ఉద్దేశించి ప్రసంగించారు. ఆర్థిక, సామాజిక, ఇతరత్రా పరిస్థితుల వలన సెక్స్‌వర్కర్లుగా మారిన వారు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె సూచించారు. ప్రభుత్వ శాఖల సహకారం, స్వచ్ఛంద సంస్థల తోడ్పాటు అందిపుచ్చుకుని ఆర్థికంగా బలపడాలని పేర్కొంటు, ఎన్నో విస్తృత చిన్నపరిశ్రమలను నెలకొల్పాలని ఆమె నివేదించారు. న్యాయవ్యవస్థలో ఉద్యోగ ఖాళీలను అనుసరించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వెల్లడించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ.. న్యాయసేవల చట్టం అమలుకాక ముందు న్యాయమూర్తులను కలవడం, ముచ్చటించడం, సామాజిక కార్యక్రమాలలో పాల్గొనడం గగన కుసుమంగానే ఉండేదని కాని చట్టం అమలులోకి వచ్చిన తరువాత ప్రతి సామాజిక కార్యక్రమాలలో న్యాయమూర్తులతో కలిసి పాల్గొనడంతో సమాజంలో మంచి మార్పుకు దోహదాకారులు కావడం అదృష్టమని అన్నారు. న్యాయవ్యవస్థతో, పోలీస్ వ్యవస్థ కలిసి నడుస్తు తన సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నదని తెలిపారు. మానవజీవనంలో పొరపాట్లు సహజమేనని, వాటిని సరిదిద్దుకోవాలని, మానవజన్మను సార్థకం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో గంజాయి వినియోగం ఉన్నదని దానిని తగ్గించడానికి, రూపుమాపడానికి పోలీస్ శాఖ శ్రమిస్తుందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో నిర్వహించనున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలకోసం ఓటర్ల జాబితాను తయారు చేయడానికి వీలుగా ఓటరు నమోదు కార్యక్రమం జరుగుతున్నదని జిల్లా సహకార శాఖ అధికారి సింహాచలం తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు నమోదుకు సెప్టెంబర్ 19 ఆఖరు తేదిగా ఆయన తెలిపారు. పౌర సమాజం ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. అసిస్టెంట్ కార్మిక శాఖ అధికారి యోహాన్ మాట్లాడుతూ కార్మికవర్గ ప్రయోజనాలే పరమావధిగా పనులు చేస్తున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రగతి పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. సమావేశ అనంతరం సెక్స్‌వర్కర్స్‌కు ఆహార వస్తువులను జిల్లాజడ్జి, పోలీస్ కమిషనర్ అందజేశారు. కార్యక్రమంలో న్యాయసేవ సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అదనపు పోలీస్ కమిషనర్ జయరామ్, ఎస్.సి కార్పొరేషన్ ఈ. డి రమేష్, స్నేహ సొసైటీ అధ్యక్షుడు సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

లోక్ అదాలత్ విజయంలో సమిష్టి కృషి..

అందరి సమిష్టి కృషి ఫలితమే జాతీయ లోక్ అదాలత్ విజయమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. సెప్టెంబర్ 9న నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతం నేపథ్యంలో జిల్లా కోర్టు సమావేశపు హల్‌లో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో ఆమె ప్రధానోన్యాసం చేశారు. ప్రస్తుతం రెండు నెలలకోసారి నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ఇక ముందు మూడు నెలలకోసారి నిర్వహించబోతున్నట్లు ఆమె వెల్లడించారు. న్యాయవ్యవస్థ, ప్రభుత్వ శాఖల సమిష్టి శ్రమతో అత్యధిక సంఖ్యలో కేసులను రాజీపద్ధతిన పరిష్కరించబడినాయని ఆమె తెలిపారు. న్యాయసేవ సంస్థ ఏ కార్యక్రమం చేసిన నాలుగు గోడల మధ్య ఉంటుందని కాని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వలన కార్యక్రమాల సమాచారం విశాల జన సమూహంలోకి వెళుతుందని జిల్లాజడ్జి తెలిపారు. పోలీస్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ అమెరికా చికాగో నగరంలో చిన్న,చిన్న నేరాలకు ఒకటి,రెండు రోజులకు మించి జైలుశిక్షలు ఉంటాయని మన దేశంలో కూడా ఆరకంగా శిక్షలు ఉంటే నేరాలు తగ్గుముఖం పడతాయని అన్నారు. క్రిమినల్ నేరాలలో శిక్షలు పడేవిదంగా పోలీసు అధికారుల తీరు ఉండాలని సూచించారు. ప్రతి జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయడంలో పోలీసు శాఖ తనవంతు గట్టి ప్రయత్నాలు చేస్తుందని ఆయన తెలిపారు. అనంతరంసంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి తో కలిసి జిల్లాజడ్జి సునీత పోలీస్ కమిషనర్ సత్యనారాయణ కు ప్రశంస పత్రం అందజేశారు. కోర్టు పోలీస్ అధికారులకు,అదనపు పోలీస్ కమిషనర్ జయరామ్, ట్రాఫిక్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ నారాయణ, భీమా కంపెనీల న్యాయవాది సదానంద గౌడ్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ లు సయ్యద్ ఖదీర్, ఉదయ కుమార్, వెంకటేష్, మీర్ మహమ్మద్ సిరాజ్ ,నిజామాబాద్ నగర సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌బాబుకు కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి సమన్వయ కర్తగా న్యాయసేవ సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్ వ్యవహరించారు.

వాల్‌పోస్టర్‌లు ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

కామారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని డిఆర్‌డిఓ కార్యాలయంలో స్వచ్ఛత హి సేవా 2023 ప్రతులను శనివారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి సాయన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ రెండు వరకు స్వచ్ఛత ఈ సేవా పక్షోత్సవాలు జరుగుతాయని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్ పిడి మురళి కృష్ణ, అధికారులు రామ్ నారాయణ్, కల్పన, డిపిఎం వకుల, ఎస్పిఎంలు నారాయణ, మధు కృష్ణ, ఏపీఎం రాజేందర్ పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

- దోతి సర్పంచ్ కాశీనాథ్ పటేల్ ఫిర్యాదు

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి మండలంలోని ధోతి గ్రామంలో విధులు నిర్వహించే గ్రామ కార్యదర్శి యోగేష్ దుష్ప్రవర్తన పట్ల చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ సర్పంచ్ కాశీనాథ్ పటేల్ ఉమ్మడి మద్నూర్ మండల ఎంపీడీవోకు ఎంపీఓకు రాతపూర్వకంగా శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ పనుల్లో సర్పంచ్ కు అడగకుండానే డిజిటల్ చెక్కులు డ్రా చేయడం జరుగుతుందని గ్రామంలో నిర్వహించే సర్పంచ్ పనుల్లో ఆటంకం కలిగిస్తున్నారని తెలిపారు. ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తూ గ్రామ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యదర్శి విధుల నిర్వహణలో ఆటంకాలు కలిగిస్తున్న దానిపై గతంలో ఎంపీడీవోలకు తెలియజేసినా చర్యలు తీసుకోలేదని, ఇప్పటికైనా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల అధికారులను కోరారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమం.. అభివృద్ధి

- ఎనలేని అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-బిచ్కుంద

బీఆర్ఎస్‌లో అటు పేద వారికి సంక్షేమ పథకాలు అందుతుండగా.. ఇటు గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. రాష్ట్రంలో గత 60 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పది సంవత్సరాల్లో గ్రామాల నుండి పట్టణాల వరకు ఎంతో అభివృద్ధి చెందాయని దానికి నిదర్శనం ఫతులాపూర్ గ్రామమని అన్నారు. శనివారం బిచ్కుంద మండలంలోని ఫథలాపూర్, హజ్గుల్, మాన్యాపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామపంచాయతీ భవనాలు, పల్లె దవాఖాన, ఎస్సీ కమ్యూనిటీ హాల్ మనఊరు మనబడి కింద నిర్మాణం చేపట్టిన తరగతి గదులతో పాటు నిర్మాణం పూర్తి చేసుకున్న పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే హనుమంత్ షిండే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఏర్పడగానే మొట్టమొదటిగా పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకువచ్చి పెన్షన్లు, రైతుబీమా, రైతుబంధు, పంటలపై తీసుకున్న రుణాలకు రుణమాఫీ, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, గర్భిణులకు, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేసి కడుపునిండా అన్నం పెట్టాలని పేదవారికి రేషన్ బియ్యం పెంపు, ఇల్లు లేని వారికి డబల్ బెడ్ రూమ్ అందజేశారని అన్నారు. రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కిందన్నారు. గ్రామ సర్పంచ్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో సిసి రోడ్లు, కమిటీ హాల్లు, హనుమాన్ మందిరం కోసం కాంపౌండ్ వాల్ తదితర గ్రామ అభివృద్ధికి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మిగిలిన పనులకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, సర్పంచ్ అరుణ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగనాథ్ పటేల్, రైతు సహకార సంఘం అధ్యక్షులు శ్రీహరిబాలాజీ, వైస్ చైర్మన్ యాదవ్ రావు, ఎంపిటిసి జయశీలా యాదవ్ రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు దేశాయ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజ్ పటేల్, నాయకులు రామచందర్, హనుమాన్లు, సంజీవ్ పటేల్, అధికారులు నాయకులు ప్రజలు ఉన్నారు.

పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టాలని చట్టసభలో 50 శాతం, మహిళా బిల్లులో బీసీ మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీ బిల్లుకు మరియు మహిళా బిల్లుకు మద్దతుగా పార్లమెంటరీ కమిటీలో తీర్మానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మేమెంతో మాకంతా అనే విధంగా బీసీలకు కుల గణన చేపట్టి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, బీసీ ప్రధాని దీనిపై చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శంకర్ నేత, యువజన సంఘం అధ్యక్షులు రాజీవ్ కుమార్, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి మంజుల, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, మహిళా నాయకురాలు మాధురిసంతోష్, కిరణ్,ప్రవీణ్ శివ పాల్గొన్నారు.

పంటలు పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలోని పలు గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో సోయాబీన్, పత్తి పంటలను మండల వ్యవసాయ అధికారి రాజు శనివారం పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు అందించారు. సోయాబీన్ పంటలో ప్రధానంగా కాండపు ఈగ అధిక మొత్తంలో పంటకు హాని కలిగించి కాండంలోని పదార్థం అన్నిటినీ తిని వేయడం వలన మొక్క వడిలి పోయి చనిపోతుందని తెలిపారు. కాండపు ఈగ నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వ్యవసాయ రైతులకు తెలియజేశారు. పత్తి పంటలో రసం పీల్చే పురుగులయిన తామర పురుగు, పచ్చ పురుగు, తెల్ల దోమ లను గమనించినట్లు తెలిపారు. దీని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సతీష్, చిన్న ఎక్లరా గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మండల సమైక్య ఎన్నికలు

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలో శనివారం మండల నూతన సమైక్య నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా రమేష్ బాబు వ్యవహరించారు. అధ్యక్షురాలు డోకూరి శోభ(మర్కల్) ఉపాధ్యక్షురాలుగా వి.ధనలక్ష్మి(పద్మాజివాడి), కార్యదర్శిగా నల్ల ఇందిర(సదాశివనగర్), సహాయ కార్యదర్శిగా వెంకట లక్ష్మీ (ధర్మారావు పేట్), కోశాధికారిగా బాలం బాయ్ (ఉత్నూర్) తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి మురళి కృష్ణ, డిపియం వకుల, ఎంపీ పీ గైని అనుసూయ, ఎపియం రాజిరెడ్డి , సిసి లు. అబ్బ లింగం, గొర్రె రాములు ,అంజయ్య, కృష్ణాంజలి.నరెందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ లో వివిధ పార్టీ కార్యకర్తలు చేరిక



కండువాలు కప్పుతున్న విప్

నవతెలంగాణ-రాజంపేట్

బిఆర్ఎస్ పాలనకు ఆకర్షితులై మండలంలోని పొందుర్తి గ్రామానికి చెందిన పొందుర్తి గ్రామ బిజెపి యూత్ అధ్యక్షులు బక్కి నర్సింలు శనివారం కామారెడ్డి లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బి ఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంప గోవర్ధన్ వారికి కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిక్కజీ బలవంతరావ్, సీనియర్ నాయకుడు నల్లవెల్లి అశోక్, జూకంటి మోహన్ రెడ్డి , లింగాల కృష్ణమూర్తి, ఎంపీటీసీ బాలరాజు గౌడ్, గ్రామ సర్పంచి పని గంగా కిషన్, ఎల్లయ్య, పెంటయ్య,శ్రీధర్, విట్టల్ నర్సింలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురు కాంగ్రెస్ నాయకుల చేరిక



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే షిండే

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పుల్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పురుషోత్తం తన అనుచర బలగంతో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే హనుమంత్ షిండే సీనియర్ నాయకులు పురుషోత్తమును ఆహ్వానించి పార్టీ కండువా కప్పి అయనతోపాటు ఒక్క 150 మంది కార్యకర్తలను కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతి కుటుంబానికి అందించే సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ పటేల్, వైస్ ఎంపీపీ రాజుపటేల్, సొసైటీ చైర్మన్ శ్రీహరిబాలాజీ, నాయకులు బసవరాజ్ పటేల్, వెంకట్రావ్ దేసేయ్, రామచందర్, హనుమాన్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కూలీ చెల్లింపుల్లో లొల్లి



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని భూంపల్లిలో కూలీ డబ్బులు చెల్లింపుల్లో సర్పంచ్‌కు, వార్డు మెంబర్‌కు మధ్య వివాదం చెలరేగుతోంది. వివరాల్లోకి వెళ్తే.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు 8వ వార్డులో తుక్కోజీవాడి గ్రామానికి వెళ్లే రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. అటుగా వెళ్లే పలువురు వాహనదారులు ఆ గుంతల్లో పడి గాయపడ్డారు. దీంతో సదరు వార్డు మెంబర్ బండ సంధ్య ఈ విషయాన్ని సర్పంచ్ సంబు లలితభాయ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన సర్పంచ్.. ఇద్దరు కూలీలను పెట్టి గుంతలను పూడ్చి వేయించారు. కాగా కూలీలు డబ్బుల కోసం సర్పంచ్‌ను అడగగా.. డబ్బుల కోసం వారిని తన ఇంటికి పంపించారని వార్డు మెంబర్ సంధ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ పంచాయతీ నుంచి డబ్బులను చెల్లించాల్సి ఉండగా.. అందుకు విరుద్ధంగా తనతో ఇప్పించాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తుంది. చేసిన పనులకూ కూలీ డబ్బులు ఇవ్వాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్‌కు సమాచారం ఇచ్చినా కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గృహలక్ష్మి దరఖాస్తు లబ్ధి దారుల బకాయి ఇంటి ట్యాక్స్‌లు రూ.10 నుంచి 15 వేలు వరకు కార్యదర్శి వసూలు చేసుకొని ఎస్‌టీవోలో జమచేయకుండా సొంత ఖర్చులకు వాడుకున్నట్లు ఆరోపించారు. ఈ విధంగా అక్రమాలకు పాల్పడుతున్నారని, అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



మాట్లాడుతున్న మోతీరాంనాయక్

నవతెలంగాణ-దోమకొండ

కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫల్యము అయిందని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ మోతి రామ్ నాయక్ అన్నారు. దోమకొండ మండల కేంద్రం లోని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశం లోని రైతంగా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. రైతుల సంక్షేమానికి బడ్జెట్‌లో అధికంగా నిధులు కేటాయించాలని, రైతులకు ఎరువులు, విత్తనాలను సబ్సిడీకే అందించాలని కోరారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించి, యం ఎస్ స్వామినాధన్ సిపారస్ ప్రకారం పెట్టుబడికి అదనంగా యాభై శాతం ఆదాయం వచ్చేలా మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు పిడుగు నర్సింలు, నర్సయ్య,సుధాకర్ రవీందర్ యాదయ్య, రాజయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



సూచనలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల పరిధిలోని ముదోలి గ్రామ పరిధిలోని వరి పంట పొలాలను మండల వ్యవసాయాధికారి నరేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉన్నది కాండం తొలుచు పురుగు (తెల్ల కంకి) పొట్ట కుళ్ళు వచ్చే అవకాశం ఉన్నదని కావున ఈ దశలో కార్టాప్ హైడ్రో క్లో రైడ్ 50 శాతం ఎస్‌పీ 400 గ్రాములు, ప్రోపికొనజోల్ 25 శాతం ఈసీ 200 మీ లి ఎకరానికి పిచికారి చేసి మంచి ఫలితాలు పొందవచ్చుని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏ ఈ ఓ దీక్షిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కాలేజీలో ప్రెషర్స్ డే



మాట్లాడుతున్న ఇంటర్ నోడల్ అధికారి సలాం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఇంటర్ విద్యార్థులు జూనియర్‌లను కళాశాలలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని విద్యార్థులు ఏకాగ్రతతో అధ్యయనం చేసి ఉన్నతస్థాయికి ఎదిగి జీవితంలో ఉన్నతంగా స్థిరపడలని అన్నారు. గత సంవత్సరం లింగంపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎనిమిది మంది విద్యార్థులు ఇంజనీరింగ్‌లో సీట్లు సాధించారని ఈ సంవత్సరం ఇంజనీరింగ్‌లో 20 సీట్లు సాధించాలన్నారు. కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. జిల్లాలో లింగంపేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రత్యేక గుర్తింపు ఉన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఏదైనా లక్ష్యాన్ని సాధించవచ్చున్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు,సోలో డ్యాన్సులు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మోహన్ రెడ్డి. లెక్చరర్లు దుర్గయ్య, రాజయ్య, శివకుమార్, శ్రీకాంత్, ధరమ్ సింగ్, నాగులు, శ్రీలతతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర సొసైటీ చైర్మన్‌కు సన్మానం



సన్మానిస్తున్న సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-మద్నూర్

మహారాష్ట్రలోని దేగ్లూర్ తాలూకాలోని హనుమాన్ హిప్పర్గ సొసైటీ చైర్మన్ విట్ఠల్ రావు సంబన దేశముఖ్ కు డోంగ్లి సింగిల్ విండో చైర్మన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీ డైరెక్టర్ రామ్ పటేల్ ఆయనకు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డోంగ్లి సొసైటీ వైస్ చైర్మన్ విజయ్ పటేల్, ఎంపీటీసీ దినదయాల్ పటేల్, సాయలు గొండ, విరేశం, రవీందర్ పటేల్ పాల్గొన్నారు.

కాలుష్య నివారణకు మట్టి గణపతులే మేలు





భిక్కనూర్‌లోని చైతన్య విద్యానికేతన్‌లో.. ఎడపల్లిలో..

నవతెలంగాణ-ఎడపల్లి/భిక్కనూర్

ఎడపల్లి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జైతాపూర్ గ్రామంలో పర్యావరణ హితం కోరుతూ మట్టి గణపతి తయారీపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. మట్టి గణపతుల వాడకం పట్ల అవగాహన కల్పిస్తూ పిల్లలు తమ ఇళ్లల్లో మట్టి గణపతి వాడాలని అవగాహన కల్పించారు. పిల్లల చేత మట్టి గణపతులను తయారు చేయించి బాగా చేసిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కార్యదర్శి సూర్య నారాయణ, ప్రధాన ఉపాధ్యాయురాలు ఉన్నారు.

భిక్కనూర్ : పట్టణంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో మట్టి గణపతి విగ్రహం పలువురిని ఆకట్టుకుంది. గత 15 సంవత్సరాల నుండి పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రామాంజనేయులు, రవి మట్టి గణపతిని తయారు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని వినాయక పండుగ సందర్భంగా పూజించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అశోక్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు దుకాణ సముదాయాల ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మద్నూర్

డోంగ్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా నిర్మించిన భవనంతో పాటు దుకాణ సముదాయాలను నేడు (ఆదివారం) ప్రారంభించనున్నట్లు డోంగ్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ రామ్ పటేల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రారంభోత్సవానికి ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ , డీసీసీబీ డైరెక్టర్లు, సొసైటీ చైర్మెన్ లు జిల్లా అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, సంఘ సభ్యులు, అన్ని పార్టీల అధ్యక్షులు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

దోమకొండకు అవార్డు.. అభినందనీయం



సర్పంచ్‌కు సన్మానం

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అంజలి శ్రీనివాస్, జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, బియర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధుసుధన్ రావు ఆధ్వర్యంలో శనివారం శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ తీర్మాల్ గౌడ్, మాట్లాడుతూ దోమకొండ గ్రామనికి స్వచ్ఛ సర్వేషన్ గ్రామీన్ అవార్డు రావడం తో సన్మానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ శారదా నాగరాజు, బియర్ ఎస్ మండల అధ్యక్షులు గండ్ర మధుసూదన్ రావు, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్,నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద మల్లారెడ్డి మీదుగా జేబీఎస్‌కు బస్సు



జేబీఎస్‌కు వెళ్లే బస్సు ప్రారంభం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామం మీదుగా జేబీఎస్‌కు బస్సు సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన బస్సుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కామారెడ్డి డిపోకు చెందిన ఎక్స్ ప్రెస్ బస్సు జిల్లా కేంద్రం మీదుగా పాల్వంచ మర్రి, బీబీపేట, పెద్ద మల్లారెడ్డి మీదుగా జేబీఎస్ వరకు వెళ్తుందని సౌకర్యం కల్పించడం పట్ల ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

మానవ అక్రమ రవాణా పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్) కామారెడ్డి యందు ప్రిన్సిపల్ డా. వి. రాధిక అధ్యక్షతన మానవ అక్రమ రవాణా పైన అవగాహన సదస్సును సాధన ఫౌండేషన్ వారి లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా న్యాయమూర్తి భార్గవి విచ్చేసి మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సి. ఐ. రామన్,ఎస్సై విలువైన సమాచారాన్ని అందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి. రేణుక, డెసిప్లైన్ కమిటీ కో ఆర్డినేటర్ ఎల్.స్వప్న, సీనియర్ అధ్యాపకులు డి. వెంకటేశ్వర్ రావు అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
అదివారం | సెప్టెంబర్ 17, 2023 | www.navatelangana.com

విశ్వకర్మ జయంతి వేడుకలకు హాజరుకావాలి

- ఆహ్వాన పత్రికలు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని సిద్దుల గుట్ట దగ్గర గల విశ్వబ్రాహ్మణ సంఘంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా యజ్ఞ మహోత్సవం, అన్నదాన కార్యక్రమం ఆదివారం నిర్వహిస్తున్నట్టు పట్టణ అధ్యక్షులు భాను ప్రకాష్ చారి, కార్యదర్శి రవీందర్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా బోధన్ ఏసీపీ కిరణ్‌కుమార్, పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్‌బాబు, తహసీల్దార్ శ్రీకాంత్‌కు ఆహ్వాన పత్రికలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జ్ రాజేశ్వర్‌రెడ్డి తదితరులు హాజరవుతున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వీరాచారి, కోశాధికారి తిరుపతి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ కోసం 3వ రోజు నిరసన దీక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

మాదిగ మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ అధ్యక్షతన 3వ రోజు దీక్షను ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి శనిగరం మురళి కృష్ణ మాదిగ శనివారం ప్రారంభించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన దీక్షలో ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు పెద్దోళ్ల యమున, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు గుంటు పద్మ, కస్నూరి సుధ, రోడ్డ స్వప్న, అబ్బమ్మ, సుజాత, లక్ష్మి, సొనభాయ్, సావిత్రి, అక్షిత, ఎంఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి సరికెళ్ల పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగం రాజేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మసకబారుతున్న బతుకులు

- రెడీమేడ్ రాకతో కలతప్పుతున్న కుల వృత్తులు
- నేడు విశ్వకర్మ జయంతి

నవతెలంగాణ-ఆర్మూర్



విశ్వ బ్రాహ్మణులు నేడు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాల్లో ఎంతో వెనుకబడ్డారు. మానవుడు దైనందిన జీవితంలో ఉపయోగించే అనేక వస్తువులను తయారు చేసేది విశ్వబ్రాహ్మణులే. గత కొన్ని నెలలుగా విశ్వ బ్రాహ్మణులు తీవ్ర సమస్యలు, ఇబ్బందులతో చితికి పోతున్నారు. నేడు విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని నవతెలంగాణ కథనం..

ఐదు కులాలు ఒక్కటే..

విశ్వ బ్రాహ్మణుల యందు అయిదు కులాలు కలిసి ఉంటాయి. మనో బ్రహ్మ, మాయ బ్రహ్మ, శిల్పి బ్రహ్మ, తాస్త్ర బ్రహ్మ, విశ్వజ్ఞ బ్రాహ్మణులుగా.. గ్రామీణ వాడుక భాషలో స్వర్ణకారులు అనగా బంగారు ఆభరణాలు చేసేవారు, కాశి అనగా శిల్పం చెక్కేవారు, వడ్రంగి కర్ర పని చేసేవారు, కంచరి బిందెలు తయారు చేసేవారు. కమ్మరి నాగలి, కర్రులు, ఇరుసులు చేసేవారు.

ప్రపంచీకరణ నేపథ్యంలో..

ప్రపంచీకరణ నేపథ్యంలో పెట్టుబడి వ్యవస్థ వచ్చి పెద్దపెద్ద బంగారు నగల షోరూంలు వెలుస్తున్నాయి. రోజురోజుకు వీటి సంఖ్య పెరుగుతుండడంతో స్వర్ణకర వృత్తిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. రెడీమేడ్ నగలు రావడంతో ఒకప్పుడు దర్జాగా బతికిన స్వర్ణకారులు నేడు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. నూతన గృహాలకు అవసరమయ్యే దర్వాజలు. కిటికీలు అంతరించి పోయి ప్లాస్టిక్‌తో తయారుచేసిన విండోలు పెడుతున్నారు. ఇంటీరియర్ వర్క్ కబోర్డ్స్ రాజస్థానీయులు వచ్చి చేస్తున్నారు. ప్లాస్టిక్ బిందెలు, స్టీలు వస్తువులు, బకెట్లు మార్కెట్లోకి రావడంతో కంచరి పనివారికి కూడా పని లేకుండా పోయింది. వృత్తినే నమ్ముకుని కాలం వెల్లదీస్తున్న వారు కొందరైతే బతుకు తెరువు కోసం ఇతర రంగాలపై దృష్టి సారిస్తున్న వారు మరికొందరు. కుటుంబ పోషణ భారంగా మారడంతో దినసరి కూలీలుగా, వాచ్‌మెన్‌గా మారుతున్నారు.


తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర..

తెలంగాణ ఉద్యమంలో విశ్వబ్రాహ్మణులు కీలకపాత్ర పోషించారు. తెలంగాణ సిద్ధాంతకర్త తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ కూడా స్వర్ణకారుడే తెలంగాణ పోరాట సమయంలో తొలి ఆత్మ బలిదానంతో ఉద్యమానికి ఊపిరిలో దిన శ్రీకాంతచారి కూడా విశ్వకర్మ స్వర్ణకారుడే ఇలా అనేకమంది స్వర్ణకారులు తెలంగాణ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు బాగుపడతాయని భావించిన వారికి తెలంగాణ రాష్ట్రంలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నిరాశలో బతుకులు వెళ్లదీస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తమకు చేయూతను అందించి సమస్యలను పరిష్కరించాలని విశ్వ బ్రాహ్మణులు కోరుతున్నారు.

డివిజన్ పరిధిలో..

డివిజన్ పరిధిలోని నందిపేట్, మాక్లూర్‌లలో 300 వరకు స్వర్ణకార వుడ్ వర్క్ చేసే వారు ఉండగా ఆర్మూర్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో 3000పైన స్వర్ణాకార కుటుంబాలు జీవిస్తున్నారు. గతంలో స్వర్ణకారులు ఇంట్లో ఒకరిద్దరు కలిసి ఈ వృత్తి చేసేవారు. మారుతున్న పరిస్థితులతో ఒకవైపు పనులు లేకుండా ఖాళీగా ఉంటున్న స్వర్ణాకార వృత్తి వారికి బెంగాల్ కూలీల రూపంలో మరో సమస్య ఎదురవుతుంది. కొందరు వ్యాపారులు స్థానిక స్వర్ణకారులకు పోటీగా బెంగాల్ నుంచి తక్కువ వేతనాలకు వర్కర్లను తీసుకొచ్చి ఇక్కడ వారికి పనులు లేకుండా చేస్తున్నారు. దీనికి తోడు దొంగ బంగారం కేసులతో స్వర్ణకారుల బతుకులు చిత్రమవుతున్నాయి. ఎందరో స్వర్ణకార వృత్తి వారు కూలీలుగా మారుతున్నారు. ఈ సంస్కృతి ఇలాగే కొనసాగితే భారతీయ సాంప్రదాయ కళ అంతరించి పోతుందని స్వరకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన స్వర్ణాకారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి వృద్ధ స్వర్ణాకారులకు పింఛన్లు అందించాలి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి.

- **మంచిర్యాల కిషన్, పట్టణ వెండి,బంగారు వర్తక సంఘం మాజీ అధ్యక్షులు ఆర్మూర్**

క్షేత్రస్థాయి పరిశీలనతో



మరుగున పడిపోయిన కుల వృత్తుల వారి బతుకులు బాగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. తెలంగాణ ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇబ్బందుల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ కులస్తులను ఆదుకోవాలి.

- **భాను ప్రకాష్ చారి, విశ్వకర్మ సంఘం పట్టణ అధ్యక్షులు, ఆర్మూర్**

20 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



మాట్లాడుతున్న ఓమయ్య

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఈ నెల 20 నుంచి మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెను నిర్వహించనున్నట్టు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.ఓమయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.చక్రపాణి, నాయకులు రఘురాం నాయక్ అన్నారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

బలవంతంగా డబ్బులు వసూలు చేయొద్దు

- శాంతి కమిటీ సమావేశంలో ఎస్సై ఎల్.రామ్



మాట్లాడుతున్న ఎస్‌ఐ రాము

నవతెలంగాణ-మోపాల్

గణేష్ విగ్రహం ఏర్పాటు కోసం ప్రజల నుంచి ఎక్కడ కూడా బలవంతంగా డబ్బులు వసూలు చేయవద్దని ఎస్సై ఎల్.రామ్ అన్నారు. మండల కేంద్రంలో గల పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లా కమిషనర్ ఆదేశాల మేరకు మోపాల్ ఎస్సై రామ్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండపాల వల్ల ఎవరికీ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, అలాగే గణేష్ మండపంలో సందర్శించే మహిళలపై, యువతులపై ఈవ్‌టీజింగ్ జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, అలాగే ఎదుటి వాళ్లకు ఇబ్బంది కలగకుండా సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, ఎక్కడా కూడా డీజే మాత్రం అనుమతి లేదని, ప్రతి గణేష్ మండలి వద్ద ఉదయం, సాయంత్రం వేళలో ఇద్దరు లేదా ముగ్గురుకి తక్కువ కాకుండా తమ కార్యకర్తలను మండపాల వద్ద ఉంచాలని అన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఎవరైనా వచ్చినా అనుమానాస్పదంగా కనిపించినా తమకు తెలియపరచాలని, మరీ ముఖ్యంగా గణేష్ మండలి కేంద్రం పరిధిలో పేకాటాడటం కానీ ఎటువంటి సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా ఉండాలని అన్నారు. భక్తిశ్రద్ధలతో చేసుకోవాలని తప్ప ఎదుటివారికి ఇబ్బంది కలిగే విధంగా ఎటువంటి అనర్థాలకు దారి తీయకుండా చూసుకోవాల్సిన బాధ్యత కమిటీ సభ్యులపై ఉంటుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా రాత్రి 10 గంటల సమయం తర్వాత ఎటువంటి లౌడ్ స్పీకర్లు ఉండకుండా చూడాలని ఈ విషయంలో సుప్రీంకోర్టు నిబంధనలను పాటించాలని, లేనియెడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, అలాగే నిమజ్జన సమయంలో కూడా సక్రమంగా ఉండాలని ఎదుటి వారిపైన ఎటువంటి విధ్వంసక చర్యలు పాల్పడకూడదని, రూట్‌మ్యాప్‌ని ముందుగా పోలీస్ స్టేషన్ వారికి తెలియపరచాలని కోరారు. ఎవరైనా కొందరు అపరిచిత వ్యక్తులు గణేష్ మండపాల దగ్గర ప్లాస్టిక్ బ్యాగులు గాని వేరైతే వస్తువులు వదిలి వెళ్తే దానిని ముట్టకుండా పోలీసువారికి తెలియపరచాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎస్సై రమేష్, కానిస్టేబుల్ మూర్తి, జెడ్పీటీసీ కమల నరేష్, కులాస్పూర్ సర్పంచ్ శ్రావణ్, వివిధ గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ విస్తృత సమావేశం



సమావేశంలో పాల్గొన్న నాయకులు

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని బెజ్జోర గ్రామంలో బిఆర్ఎస్ నాయకుడు కోగూరు సుమన్, దేవనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నరసయ్య, ఎస్టీ సెల్ నాయకుడు తుక్యాజి నాయక్, బొడ్డు గంగారం, గోనుగుప్పుల గ్రామంలో శ్రీరాముల భూమేశ్వర్ రాగి నర్సయ్య, కొమ్ము నరేష్, పట్టణ కేంద్రంలో ఒకటో వార్డులో చైర్‌పర్సన్ కన్నె ప్రేమలత సురేందర్, నాలుగవ వార్డులో వైస్ చైర్మన్ గున్నాల భగత్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించి డోర్ స్టిక్కర్లను అతికించారు. బాల్కొండ నియోజకవర్గంలో ఏ నాయకుడు చేయని అభివృద్ధిని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేశాడని, కనుక అభివృద్ధి చేసిన వారికి అండగా ఉండి మరోసారి గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. మరింత అభివృద్ధి చేసి ప్రజా నాయకుడిగా ప్రశాంత్‌రెడ్డి నిలుస్తాడని వారు తెలిపారు. ఈ ప్రచారంలో ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

మొట్టమొదటి దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరంలోని శ్రీ వైశ్య రత్న గణేష్ మండలి(టనగల్లీ) ఈ సంవత్సరం 100 దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు అధ్యక్షులు చందూర్ ధర్మేందర్ గుప్తా తెలియజేశారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. 1923లో తన తాత చందూర్ దమ్మయ్య గుప్తా మొట్టమొదటిసారిగా ఇక్కడ గణపతిని నెలకొల్పారని ఆయన అన్నారు. ఈ సంవత్సరం 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చెన్న వివేకనంద్, కొండ వీరశేఖర్, కస్తు సంపత్, ధన్‌పాల్ శ్రీనివాస్, పెద్ది సాయిబాబా, సిద్ధంశెట్టి విజయ్, వీరమల్లి రమేష్, కృష్ణ, మారవార్, సన్నికృష్ణ, శివాజీ పటేల్, పడిగల రాజేశ్వర్, చెన్న గంగప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుడ్లు ఇవ్వని ఏజెన్సీలను రద్దు చేయాలి

- మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల తీర్మానం
- మధ్యాహ్న భోజన కమిటీ సభ్యులతో ప్రత్యేక సమావేశం

నవతెలంగాణ-రెంజల్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు కోడిగుడ్లు ఇవ్వని ఏజెన్సీలను రద్దు చేయాలని మండల సభలో సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శనివారం రెంజల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లోలపు రజిని కిషోర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎంఈఓ కే శ్రీనివాసరావు సభను ఉద్దేశించి మాట్లాడగా, కొన్ని పాఠశాలలో మాత్రమే విద్యార్థులకు గుడ్లను అందిస్తున్నారని, మరికొన్ని పాఠశాలల్లో పౌష్టికారమైన గుడ్లను అందించని ఏజెన్సీలను రద్దు చేయాలని సభ్యులు అన్నారు. బకాయిల విషయంలో ఏజెన్సీ సభ్యులు ధర్నాలు చేయడం, కోడిగుడ్లను ఇవ్వమని చెప్పడం ఎంతవరకు సమంజసమని వారన్నారు. త్వరలోనే మధ్యాహ్న భోజన కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మధ్యాన భోజన ఏజెన్సీలతో చర్చించాలని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను అందజేసిందని ఎంఈవో పేర్కొన్నారు. అలాగే కొన్ని పాఠశాలలు కాకుండా అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు, ప్రతి పాఠశాలలో మూడు రోజులు గుడ్డుతోపాటు ప్రతిరోజు రాగి జావ ఇవ్వాలని సభ్యులు అధికారులకు సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓల సమక్షంలో చర్చలు జరపాలని వారు పేర్కొన్నారు. బోర్గం ఉర్దూ మీడియం పాఠశాలలో బాత్రూములు, ఉపాధ్యాయులు అటెండర్లు లేక ఇబ్బంది కలుగుతోందని, డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయులను నియమించాలని రెంజల్ సింగిల్ విండో చైర్మన్ కోరగా, ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని డిప్యూటేషన్‌పై పంపడం కష్టమవుతుందని ఎంఈఓ శ్రీనివాసరావు స్పష్టం చేశారు. వీరన్నగుట్ట సబ్ సెంటర్లో ప్రథమ చికిత్సలు చేయడం లేదని సర్పంచ్ బైండ్ల రాజు సమావేశం దృష్టికి తీసుకు వచ్చారు. సబ్ సెంటర్‌లో పనిచేసే సిబ్బంది కేవలం బీపీ, షుగర్ మాత్రలను పంపిణీ చేస్తున్నారని, ప్రథమ చికిత్స కోసం వచ్చిన వారికి ఎలాంటి వైద్యం అందించడం లేదని ఆయన ఆరోపించారు. ఇకనుంచి ప్రథమ చికిత్స అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుతానని డాక్టర్ వినయ్ కుమార్ పేర్కొన్నారు. వీరన్నగుట్ట గ్రామంలో కృత్రిమ గర్భధారణ నిమిత్తం సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరగా, డాక్టర్ విట్టల్ మాట్లాడుతూ వీరన్నగుట్ట గ్రామానికి చెందిన గోపాల్ మిత్ర ద్వారా వైద్యం చేయించుకోవాలని సూచించారు. రెంజల్ మండలంలో 859 గ్రామ సంఘాలు ఉన్నాయని, ఇంచార్జ్ ఏపిఎం భాస్కర్ పేర్కొన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళల రుణాల చెల్లింపులలో సిఏలు అవకతవకలకు పాల్పడుతున్నారని సభ్యులు పేర్కొనగా, ఇన్చార్జి ఏపిఎం భాస్కర్ అలాంటిదేమీ లేదని, రికార్డులను పరిశీలించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఖ్యాతం యోగేష్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ రామ్‌చందర్, ఇంచార్జ్ ఎంఈఓ కె.శ్రీనివాసరావు, ఎంపీఓ గౌసుద్దీన్, సూపరిండెంట్ శ్రీనివాస్, ఎంపీటీసీలు సంయుక్త, రుక్మిణి, సర్పంచులు బైండ్ల రాజు, ముళ్ళపూడి శ్రీదేవి, మలవత్ జమున, వెలుమల సునీత, కాశం నిరంజని, రొడ్డ విజయ, రెంజల్ సింగిల్ విండో చైర్మన్ మొయినుద్దీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ

గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్



లైబ్రరీని పరిశీలిస్తున్న యువకులు

నవతెలంగాణ-వర్ని(చందూర్)

మండలంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ డిప్యూటీ చైర్మన్ రాజారెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ తారకం శనివారం పరిశీలించారు. అనంతరం సర్పంచ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఫోన్‌లో సంభాషించారు. చైర్మన్ వారం పదిరోజులలో గ్రంథాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. అన్ని ఏర్పాట్లను త్వరగా చేస్తామని హామీ ఇచ్చారు. వారితో పాటు సర్పంచ్ సాయరెడ్డి, సొసైటీ చైర్మన్ ప్యారం అశోక్, గ్రంథాలయ కమిటీ సభ్యులు గ్రామపెద్దలు ఉన్నారు.

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు సంబంధించిన పే రివిజన్ కమిటీని 30 శాతం ఇంటీరియం రిలీఫ్‌తో వెంటనే ప్రకటించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శనివారం సంఘ భవనంలో జిల్లా అధ్యక్షులు కే రామ్మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గం సమావేశంలో పలువురు నాయకులు పెన్షనర్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసించారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను విడుదల చేయాలని, ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను పటిష్ట పరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్త్రాత్రి రావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి ఈ.వి.ఎల్. నారాయణ, ఉపాధ్యక్షులు లావు వీరయ్య, జార్జి, దీన సుజాన, శిర్ప హనుమాన్లు, ప్రసాద్‌రావు, రాధాకృష్ణ, భోజారావు, అద్దంకి ఉషాన్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి సమ్మె

- డీఈఓకు మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమం నిర్వహించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించినందున ఈనెల 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనం బంద్ నిర్వహిస్తున్నామని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో డిఈఓకు సమ్మె నోటీసు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రకటించిన మూడు వేల రూపాయల గౌరవ వేతనం, జిల్లాకు రావలసిన ఎనిమిది కోట్ల పెండింగ్ బిల్లులు, వంట పాత్రలు, వంట షెడ్లు, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, అందరికీ ఒకే రకమైన కాటన్ యూనిఫాంలు, రాగి జావా, కొత్త మెనూ అమలుకు అదనపు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28 నుండి జరిగే సమ్మెలో వంట బంద్ చేసి మధ్యాహ్న భోజన కార్మికులందరూ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్‌రెడ్డి, తుకారం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెకు వెళ్తున్నట్టు వినతి

కోనసముందర్ సింగిల్ విండో మహాజన సభ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని కోనసముందర్ సింగిల్ విండో మహాజన సభను శనివారం విండో అధ్యక్షులు సామ బాపురెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాజన సభలో విండో కార్యదర్శి రాజేశ్వర్ సంఘం ఆదాయ, వ్యయాలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రూ.లక్ష వరకు రైతు రుణాలను మాఫీ చేసినందుకు, సకాలములో ఎరువులు అందించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ విండో పాలకవర్గం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం విండో చైర్మన్ సామా బాపురెడ్డి మాట్లాడుతూ విండో ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించడం ద్వారా రైతులు సింగిల్ విండో అభివృద్ధికి సహకరించాలన్నారు. విండో పరిధిలోని గ్రామాల రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎరువుల కోసం రైతులు ఎలాంటి దిగాలు చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు ఆకుల రాజన్న, డైరక్టర్లు సామా రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నల్ల గంగాధర్, బండి నారాయణ, బుస్సాపురం నవీన్ యాదవ్, గణేష్, బానోత్ దావూజి, బుస్సాపురం జీవన్, సోమిడి లింబయ్య, బద్దం సోమవ్వ, బెజ్జారపు ముత్త, విండో సిబ్బంది దుంపల హనుమాండ్లు, కార్తీక్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాపురెడ్డి

నీట మునిగిన పంట పొలాల సర్వే పూర్తి

- త్వరలోనే నివేదికను హైకోర్టుకు అందజేత



పంటను పరిశీలిస్తున్న రైతు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం చెరువు పై భాగంలో నీట మునిగిన పంట పొలాలను గత రెండు రోజులుగా సర్వే నిర్వహించినట్లు నీటిపారుల శాఖ అధికారులు పేర్కొన్నారు. ఇటీవల రైతులు వర్షాలకు తమ పంట పొలాలు మునిగాయని, హైకోర్టును ఆశ్రయించడంతో, అధికారులు సర్వే పనులను ప్రారంభించారు. రెండు మూడు రోజుల్లో పూర్తి నివేదికను తయారు చేసి హైకోర్టుకు అప్పగించనున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఈ బలరాం, ఏఈ భుజెండేర్, సర్వేయర్ రమేష్, ఇన్‌స్పెక్టర్ రమేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులపై అవగాహన



నవతెలంగాణ-రెంజల్

కీటక జనిత వ్యాధులపై, సంక్రమిత వ్యాధులపై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు. శనివారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కీటక జనిత వ్యాధులపైన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి వివరించారు. అనంతరం డెంగ్యూవ్యాధి గృహస్తుడి గృహ సందర్శన చేశారు. చుట్టుపక్కలనున్న 50 ఇళ్లకు స్ప్రే చేయించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌పేషంట్ గదులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట డాక్టర్ వినయ్ కుమార్, ఆరోగ్య విస్తీర్ణ అధికారులు కరిపే రవీందర్, శ్రావణ్ కుమార్, రవి, వెంకట్, ఆరోగ్య సూపర్వైజర్ మాలంబి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత

నవతెలంగాణ-బోధన్

మండలంలోని కొప్పర్గ ఎంపీటీసీ పద్మాగంగాధర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



టై, బెల్టులు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యతోనే వెలుగు



ప్రారంభించిన గురుకుల పాఠశాల, కళాశాల

- పేదలు ఆర్థికంగా మెరుపడేందుకు విద్య
- మంత్రి గంగులకమలాకర్‌తో కలిసి గురుకులాన్ని ప్రారంభించిన స్పీకర్ పోచారం

నవతెలంగాణ-బాన్సువాడ

'విద్యతోనే విద్యార్థుల జీవితానికి వెలుగు. పేదలు ఆర్థికంగా బాగుపడాలంటే విద్యతోనే సాధ్యం. మౌళిక వసతులు కల్పించడం మా బాధ్యత, చదువుకుని జీవితంలో అభివృద్ధి చెందడం విద్యార్థుల బాధ్యత. చదువు అనే ఆయుధం ఉంటే యువత ఎక్కడైనా బతుకగలుగుతారని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అని అన్నారు.

బీర్కూరు మండల కేంద్రంలో రూ.6.70 కోట్లతో నూతనంగా నిర్మించిన మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల కళాశాల భవనాన్ని స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సభాపతి పోచారం మాట్లాడారు. 'నేను 1994లో మొదటిసారి ఎమ్మెల్యే అయినప్పుడు బాన్సువాడ నియోజకవర్గంలో కేవలం ఒక్కటే జూనియర్ కాలేజీ ఉండేది. ఇప్పుడు 31 గురుకులాలు, కాలేజీలు అయినవి. ఇందులో 16,000 మంది విద్యార్థిని, విద్యార్థులు చదువుతున్నారు. కులం, మతం ఏదైనా బాన్సువాడ నియోజక వర్గంలో లోని ప్రతి బిడ్డ నా బిడ్డనే, అందరూ చదువుకుని బాగుపడాలన్నదే నా ఆశయం. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బాగా చదివించాలి. ప్రభుత్వ ఉద్యోగాలే కాదు నేడు ప్రవేటు రంగంలో కూడా పుష్కలంగా అవకాశాలు ఉన్నాయి. 2014 కు ముందు తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 230 గురుకులాలు ఉంటే నేడు 1106 అయినవి. ముఖ్యమంత్రి జిల్లాకో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశారు. బాన్సువాడలో ప్రత్యేకంగా బీఎస్సీ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయించాను. ఆడబిడ్డల కోసం బీసీ డిగ్రీ కాలేజీ మంజూరు చేసిన మంత్రి గంగుల కమలాకర్‌కు ధన్యవాదాలు'. 'జ్యోతిబాపూలే గారు సంఘ సంస్కర్త. మూడు వందల సంవత్సరాల క్రితం జ్యోతిబాపూలే తన భార్య సావిత్రికి విద్యను నేర్పి, ఆమెను మొదటి టీచర్ గా తీర్చిదిద్దారు. విద్యావంతులు తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించగలరు. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకుంటారు. గురుకులాలలో చదువుతో పాటుగా, చక్కటి వసతి సౌకర్యం కూడా ఉంటుంది. బీర్కూరు బీసీ గురుకులంలో మొత్తం 640 మంది విద్యార్థులు చదువుతున్నారు. గురుకులంలో చదువుతున్న ఒక్కో విద్యార్థిపై రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి 1.25 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు' తెలిపారు. 'బాన్సువాడలో రూ. 20 కోట్లతో 100 పడకలతో మాతా-శిశు ఆసుపత్రి నిర్మించాం. రోజుకు 15 డెలివరీలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మీ కాంగ్రెస్, బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడా లేవు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మీ పాలిత రాష్ట్రాలలో చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయాలు వదులుకుంటానని సవాల్ చేస్తున్నా.. ఓట్ల కోసం రాజకీయం చేయడానికి మీరు ఇక్కడికి రావద్దు. ముందు మీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ పథకాలను అమలు చేసి ఇక్కడ మాట్లాడండి' అని అన్నారు. మంత్రి గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ అరవైఏళ్లకు పైగా పాలించిన పాలకులు ప్రజలకు కనీస అవసరాలైన నీళ్లు, కరెంటు, విద్యను అందించలేదని, కేవలం తొమ్మిదేళ్ల పాలనలో సీఎం కేసీఆర్ గారు తెలంగాణను ప్రగతి పథాన నడిపిస్తూ అగ్రభాగాన నిలిపారు. పోచారం శ్రీనివాసంటే సీఎంకు ఎంతో అభిమానం అని, ఏ పని అడిగినా కేసీఆర్ కాదనరని అన్నారు. పోచారం బాన్సువాడ ప్రాంత రూపురేఖల్ని పూర్తిగా మార్చేశారు. 5 ఎకరాల్లో 6.70 కోట్లతో అద్భుతమైన బిసి గురుకుల భవనాన్ని కేవలం 20 నెలల్లోనే పూర్తి చేసారు. రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా బాన్సువాడ నియోజకవర్గంలో 11వేల డబుల్ బెడ్రూంలు నిర్మించారని' కొనియాడారు. దేశాన్ని, రాష్ట్రాన్ని అరవై ఏళ్ళకు పైగా పాలించిన బిజేపీ, కాంగ్రెస్లు అన్ని రంగాల్లో విఫలమయ్యారని, ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యం కరెంటు, తాగునీరు, సాగునీరు అందించలేదని, నేటికి బిజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తాగడానికి మంచినీరు సైతం అందించలేకపోతున్నారని అన్నారు. ఇలాంటి వారు మళ్ళీ మాయమాటలు చెప్పడానికి వస్తారని, వారి పట్ల జాగరుకతతో ఉండాలన్నారు. ఆ మాయల్ని నమ్మిత మళ్ళీ మోసపోతామని, మన బిడ్డల భవిష్యత్తు నాశనమౌతుందని, అలాంటివి చేయొద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణకు పూర్వం 56శాతం ఉన్న వెనుకబడిన కులాలకు సరైన ఆదరణ లేక, ఆర్థిక ప్రోత్సాహం లేక కులవృత్తులు చితికిపోయి కనీసం విద్య సైతం లేకుండా గోసపడ్డామని, నాడు 19 గురుకులాల్లో కేవలం 7వేల మంది బిసి బిడ్డలు మాత్రమే అరకొర వసతులతోచదువుకొనేవారని, నేడు సీఎం కేసీఆర్ వాటిని 327కి పెంచి లక్షా 85వేల మంది బిడ్డల్ని సంవత్సరానికి ఒక్కొక్కరికి లక్షా 25వేలు ఖర్చుపెట్టి ప్రపంచస్థాయి విద్యను అందిస్తున్నారన్నారు. 5వ తరగతి నుండి డిగ్రీ దాక ఉచితంగా విద్యను అందస్తున్నారని, వీటిలో చదువుతున్న బిడ్డలు ఇంట్లో ఇంగ్లీషో మాట్లాడుతుంటే తల్లిదండ్రులు సంతోష పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ సెక్రటరీ మల్లయ్య భట్టు, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ దఫేదార్ శోభా రాజు, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు డి అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్‌బీ బి శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ చంద్రమోహన్, ఆర్డీవో భుజంగరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.





గురుకుల పాఠశాలను ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం, మంత్రి గంగుల.. హాజరైన విద్యార్థులు

సైనికులకు సన్మానం

నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలోని మండల సమెక్య ఆధ్వర్యంలో శనివారం సైనికులను సన్మానించారు. సైనిక ఉద్యోగం విరమణ తర్వాత మండలంలోని వజ్జాపల్లి తండాలో పాపిరెడ్డి, దగ్గిలో జగన్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. వారి ఇద్దరుకి ఐకేపీ అద్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ కార్యవర్గం ఎపిడి మురళి కృష్ణ, డి.పీ.యం రమేష్ బాబు , ఎ.పి.యం రాజిరెడ్డి, సి.సిలు తదితరులు పాల్గొన్నారు.

గోవింద్‌పేట్ ప్రాథమిక పాఠశాలలో మట్టి గణపతుల పంపిణీ



పంపిణీ చేస్తున్న గణపతులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ స్మైల్స్ ది స్కూల్, పాఠశాలలో వినాయక చతుర్థి సందర్భంగా చిన్నారులు మట్టి గణపతులను తయారు చేశారు. టీచర్స్ సహకారంతో వాళ్ళందరూ గణపతి ఎలా చేయాలో చూసి నేర్చుకున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ షబానా గౌహర్, డైరెక్టర్ రఫీ, స్టాఫ్ సవిత, సింధూర, ప్రసన్న, విమల, సింధూజ, రవళి, స్వప్న శ్రావణి, రోజా, సౌమ్య, సరిత పాల్గొన్నారు.

మట్టి గణపతులు పంపిణీ..

మండలంలోని గోవింద్‌పేట్‌లోని ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతులను వారి తల్లిదండ్రులకు శనివారం పంపిణీ చేయనున్నట్టు ప్రధానోపాధ్యాయురాలు మాడవేడి పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి గణపతులు వాడడం వల్ల పర్యావరణం బాగుపడుతుందన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయుల కృషిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్న ప్రధానోపాధ్యాయురాలిని గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బండమిది జమున గంగాధర్, ఎంపీటీసీ యల్లా రాజకుమార్, సొసైటీ చెర్మన్ బంటు మహిపాల్, పంచాయతీ సెక్రెటరీ సుకన్య, ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ పనులు ప్రారంభం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీల గ్రామంలోని గంగపుత్ర సంఘం కాలనీలో సిసి డ్రైనేజీ పనులను మండల ఉపాధ్యక్షులు కేతన్ యోగేష్ ప్రారంభించారు. ఎంపీటీసీలకు వచ్చిన 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రెండు లక్షల రూపాయల వ్యయంతో ఈ పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాఘవేందర్, రామచందర్, గంగపుత్ర సంఘం నాయకులు పాల్గొన్నారు.

పంట రుణాల చెక్కులు అందజేత

నవతెలంగాణ-ముప్కాల్



చెక్కు అందజేస్తున్న దృశ్యం

తెలంగాణ ప్రభుత్వం ప్రకట ించిన రుణమాఫీ ద్వారా లబ్దిపొం దిన రైతులకు పంట రుణాలు, కొత్త రైతులకు కొత్త పంట రుణాల చెక్కులను శని వారం ఉదయం రెంజర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కోమటిశెట్టి గంగాధర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం రైతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం కేసీఆర్ రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్యక్రమంలో సంఘం పాలకవర్గం సభ్యులు, సొసైటీ సెక్రటరీ గంగాధర్, రైతులు సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేడు పాలకంకుల కవితా సంపుటి పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-భీంగల్

నేడు జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో పాలకంకుల కవితా సంపుటి పుస్తకా విష్కరణ చేయనున్నట్లు ప్రముఖ కవి, రామన్నపేట చరిత్ర గ్రంథరచయిత, చరిత్ర పరిశోధకుడు, హరిదా రచయితల సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల రాజేశ్వర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యాతిథిగా తంగేడు మాసపత్రిక సహసంపాదకుడు తెలంగాణ జాగృతి సాహిత్య విభాగం రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన రాజు (గోరా) రానున్నారని ఈ సభకు అధ్యక్షులుగా హరసం వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ కవి, వ్యాఖ్యాత ఘనపురం దేవేందర్, గౌరవ అతిథిగా జిల్లా యువజన సమన్వయకర్త, నెహ్రూ యువ కేంద్ర, కుమారి శైలి బెల్లాల్, నవ్య భారతి విద్యా సంస్థల అధినేత క్యాతం సంతోష్ కుమార్, తెలంగాణ రచయితల సంఘం (తెరసం) జిల్లా అధ్యక్షుడు, ప్రముఖ కవి నరాల సుధాకర్, తెలంగాణ జాగృతి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు అవంతి కుమార్, పుస్తక పరిచయకర్త డాక్టర్ కాసర్ల నరేష్ రావు, సభ నిర్వహణ హాస్య కవి, గంట్యాల ప్రసాద్, ప్రముఖ భావకవి, తిరుమల శ్రీనివాస్ ఆర్య కవి, సామాజిక సేవకుడు, డాక్టర్ మద్దుకూరి సాయిబాబు హాజరుకానున్నారు. పుస్తక ఆవిష్కరణ సభకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ఔత్సాహిక ఆసక్తిగల కవయిత్రులు, కవులు, కళాకారులు, సాహితీవేత్తలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజేశ్వర్ కోరారు.

యువకుడు మృతి చెందడం బాధాకరం



బాధిత కుటుంబానికి భరోసా

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన గండ్ల భాగత్ అనే యువకుడు వారం రోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ.. ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందడం బాధాకరమని ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ అన్నారు. శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని తండ్రి గండ్ల సంజీవ్, తాత గండ్ల గంగాధర్‌కు మనోధైర్యంగా ఉండాలని సూచించారు. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసానిచ్చారు. మృతుడు భగత్ తిర్మన్‌పల్లి గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండేవాడని కన్నీరు మున్నీరుగా రోదిస్తూ కుటుంబ సభ్యులు వివరించారు. గండ్ల సంజీవ్‌కు ఇద్దరు కుమారులు కాగా మృతుడు భగత్ చిన్న కుమారుడని తెలిపారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చిలువేరి గంగాదాస్, ఎంపిటిసి చింతల దాస్, మాజీ ఎంపిటిసి చింతల కిషన్, సీనియర్ నాయకులు సిహెచ్.దాస్, అరటి రఘు, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్, సొసైటీ డైరెక్టర్ బొక్క గంగాధర్, ఇమ్రాన్ ఖురేషి, కుమ్మరి శ్రీనివాస్, డాక్టర్ రాజేశ్, గండ్ల సాగర్ బాధిత కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఆపద్బాంధువు.. సీఎం సహాయనిధి



చెక్కు అందజేస్తున్న బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సీఎం సహాయనిధి కింద అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఆపద్భందులుగా మారుతుందని జిల్లా యువ నాయకులు, ఒలంపిక్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ అన్నారు. శనివారం మండలంలోని సుద్దులం గ్రామానికి చెందిన సుధీర్‌కు ఆర్థిక సహాయంగా సుమారు రూ.3లక్షల విలువ గల చెక్కును ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ స్వగృహంలో లాబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా బాజిరెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలను కాపాడేందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి కింద చికిత్సకు తగిన ఆర్థికసాయం బాధితులకు అందిస్తోందని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని, వారికి కార్పోరేట్ ఆసుపత్రులలో వైద్యం అందుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు చింతం శ్రీనివాసరెడ్డి, మీసాల మధుకర్‌రావు, గోపాల్‌రెడ్డి, ఆకుల తిరుమల, యూత్ నాయకులు, సంజయ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డికి మద్దతుగా మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని సురేష్ నగర్ కాలనీకి చెందిన వడ్డెర సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు శనివారం సంఘ భవనంలో సర్వసభ్య సమావేశం నిర్వహించుకున్న 30 కుటుంబాలు ఉన్న వడ్డెర సంఘం సభ్యులు తమ మద్దతు, తమ ఓట్లు మంత్రి ప్రశాంత్ రెడ్డికే వేస్తామని పేర్కొంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మానం ప్రతిని మంత్రి ప్రశాంత్ రెడ్డి కి అందజేయాలని కోరుతూ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ కు అందజేశారు. రాష్ట్రంలో కేసీఆర్ జనరంజక పాలన, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు మద్దతుగా నిలిచేందుకు మంత్రి ప్రశాంత్ రెడ్డికి ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతున్నట్లు వడ్డెర సంఘం సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బద్దం చిన్నారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పిప్పెర అనిల్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు అవారి మురళి, నాయకులు అవారి గంగారెడ్డి, వడ్డెర సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఏకగ్రీవ పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

ఇది కేసీఆర్‌కు దిమ్మ తిరిగే బహిరంగ సభ

- లక్షలాదిగా తరలిరావాలని పిలుపు
- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హైదరాబాద్‌లోని తుక్కుగూడలో నిర్వహించనున్న కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దిమ్మ తిరిగే విధంగా నిర్వహిస్తుందని ఈ సభలోనే ప్రజలకు ఆరు గ్యారెంటీ స్కీమ్ కార్డును ప్రవేశపెట్టి అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపే చేసి చూపుతామని, ఇది పొరుగునే ఉన్న కర్ణాటకలో అమలు చేసి చూపుతున్నామని, కాంగ్రెస్ పార్టీ ఏదైనా హామీ ఇస్తే దాన్ని ఆరునూరైనా పూర్తి చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. శనివారం ఇందల్‌వాయి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎందరో అమర వీరుల త్యాగాలతో ప్రత్యేక రాష్ట్ర ఆంకాంక్షను సోనియాగాంధీ నేరవేర్చారని, కాంగ్రెస్ వస్తే ఎలాంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధి చేస్తామో గ్యారంటీ కార్డు ప్రతి గడపగడపకూ అందజేస్తామని సూచించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలలో అన్ని గ్రామాల నుంచి భారీ ఎత్తున హైదరాబాద్‌లో జరిగే విజయభేరి సభను విజయవంతం చేయడానికి స్వచ్ఛందంగా ప్రజలే ముందుకు వస్తున్నారని 500ల వాహనాలలో తరలి వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ విజయభేరి సభకు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు అన్ని రాష్ట్రాల పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పెద్దఎత్తున పాల్గొననున్నట్టు తెలిపారు. సమావేశంలో ఇందల్‌వాయి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు మోత్కూరి నవీన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్స మోహన్, ఎస్టీ సెల్ అధ్యక్షులు అంబర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ, ఖాజా హబిబోద్దిన్, మల్లేష్, మోహన్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూపతిరెడ్డి

బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/ముప్కాల్

రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా మండలంలోని ఆయా గ్రామాల్లో భారత్ రాష్ట్ర సమితి శ్రేణులు నిర్వహిస్తున్న గడప గడపకు బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ కార్యక్రమాలు, మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి, ప్రశాంత్‌రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఆయా గ్రామాల్లో గత తొమ్మిది సంవత్సరాల్లో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలను ఓటర్లకు అందజేస్తూ, మూడోసారి బాల్కొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా మంత్రి ప్రశాంత్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, బూత్ కమిటీ ఇంఛార్జిలు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..



ముప్కాల్‌లో..

ముప్కాల్: మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మండలంలోని నల్లూరు, రెంజర్ల, వెంచిర్యాల, నాగంపేట్ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ రాష్టానికి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే బాల్కొండ నియోజకవర్గానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలను సైతం అర్థమయ్యే రీతిలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ సామ పద్మ-వెంకట్ రెడ్డి, నల్లూరు ఎంపీటీసీ సభ్యులు సత్యనారాయణ, ఉప సర్పంచ్ స్రవంతి-నవీన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్టి ప్రదీప్, నరేష్, శ్రీనివాస్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.